




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 21 జనవరి 2026


### వందల అక్రమ పెంట్ హౌస్లు...

# కొన్నింటి పైనే చర్యలా....?

- ◆పెంట్ హౌస్ అక్రమాలపై కొరడా లేక...కంటి తుడుపు చర్యలా...
- ◆అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలో నిబంధనలను పక్కనపెట్టిన భవన యజమానులు...
- ◆హెచ్ఎండిఏ పర్మిషన్ లేకున్నా ఇష్టారాజ్యంగా నిర్మాణాలు...
- ◆సెల్లార్లతో నిర్మాణాలు...కమర్షియల్ షెటర్స్ అయినా పట్టించుకోని అధికారులు...
- ◆ చైన్ మెన్ల ఆట... అమీన్ పూర్ లో అడ్డుకట్ట ఎప్పుడు?...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని బిహెచ్ ఇఎల్ మెట్రో ఎంక్లేవ్ లోనీ రోడ్ నెంబర్ 10 లో అక్రమంగా నిర్మించిన పెంట్ హౌస్ ను మంగళ వారం నేల మట్టం చేశారు. నిబంధనల ప్రకారం సిల్ట్ ప్లస్ టు పర్మిషన్ తీసుకుని పెంట్ .

మిగతా 2 లో..



### సంగారెడ్డి మున్సిపాలిటీ లో రూ.31.70 కోట్ల

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మంత్రి దామోదర రాజనర్సింహ, ◆టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సంగారెడ్డి మున్సిపాలిటీ లో రూ.31.70 కోట్ల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి దామోదర రాజానర్సింహా,TGIIC చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని రాజీవ్ పార్క్, రాజంపేట

మిగతా 2 లో..

### మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి

# బిగ్ షాక్

- ◆బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్న రాజేందర్ రెడ్డి
- ◆పార్టీ కండువా కప్పిన మాజీ మంత్రులు హరీష్ రావు , కేటీఆర్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సంగారెడ్డి రాజకీయాల్లో కీలక



మిగతా 10 లో..

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు



### కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్

మిగతా 2 లో..

# పేదల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- ◆రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- ◆కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.2.54 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ



మిగతా 2 లో..

**సంగారెడ్డి, మేజర్ న్యూస్**

ప్రతినిధి...మహిళా సాధికారత, పిల్లలకు నైపుణ్యాలతో కూడిన ప్రమాణవంతమైన విద్య, పేదల ఆరోగ్య భద్రతకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.మంగళవారం సంగా రెడ్డిలోని పి.ఎస్.ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన

### ఇందిరమ్మ చీరలు పంపిణి చేసిన కలెక్టర్

**చేర్యాల మేజర్ న్యూస్ ...**




2 లో..

# పేదల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం




(మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమంలో మంత్రి పాల్గొని సంగారెడ్డి శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కంది, కొండాపూర్, సదాశివపేట, సంగారెడ్డి మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ.2.54 కోట్ల విలువైన చెక్కులను 254 మంది లబ్ధిదారులకు మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్యా, వైద్య భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతని అన్నారు. ఆ దిశగా పేదల ఆరోగ్య భద్రత, వైద్య రక్షణకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోందన్నారు. మహిళల ఉన్నతికి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, పిల్లలకు నైపుణ్యాలు, ప్రమాణాలతో కూడిన విద్య అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంలో భాగంగా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా బాల భరోసా కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. వయోవృద్ధుల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత తీసుకుని ప్రణాము కార్యక్రమం ద్వారా వృద్ధుల డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసిందని మంత్రి వివరించారు.ప్రజల ఆరోగ్య భద్రత ప్రభుత్వానిదేనని, ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్య చికిత్సలు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒకప్పుడు క్యాన్సర్ చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలోనే క్యాన్సర్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో కంటి సంబంధిత కాట్రాక్ట్ శస్త్రచికిత్సలు సహా అన్ని ఆధునిక వైద్య సేవలను సంగారెడ్డి ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు.టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, అడగకుండానే ప్రజలకు ఏం కావాలో తెలుసుకుని అందించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తోందన్నారు. ఇంటి స్థలం ఉన్నా లేకపోయినా ఎమ్మార్వోకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధికి పాటుపడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, ఆర్డీఓ రాజేందర్, డాక్టర్ మౌనిక, తహసిల్దార్లు, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




## సంగారెడ్డి మున్సిపాలిటీ లో రూ.31.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి..)



రోడ్డు తదితర ప్రధాన అభివృద్ధి పనులకు అధికారికంగా పనులు ప్రారంభమయ్యాయి. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో TGIIC చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి పనుల్లో ఎలాంటి అలసత్వం లేకుండా మంత్రులు, అధికారులను అప్రమత్తం చేస్తూ వేగంగా పనులు పూర్తయ్యేలా తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని, అప్పుడు మరిన్ని అభివృద్ధి పనులు చేయడానికి ఉత్సాహం, ఉల్లాసం మరింత పెరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను దశలవారీగా నెరవేర్చుకుంటూ, ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించే విధంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ జార్జ్, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ చీరలు పంపిణి చేసిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)



చేర్యాల మండలట కళ్యాణి గార్డెన్ లో కలెక్టర్ హైమావతి మహిళలకు వడ్డిలేని రుణాలు ,ఇందిరమ్మ చీరలను పంపిణి చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది అని,వడ్డి లేని రుణాలు ప్రతి మహిళ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి చేర్యాల పట్టణానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్ పర్సన్ నల్ల నాగుల శ్వేత వెంకటాచారి ,రెవిన్యూ అధికారులు ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు .

## వందల అక్రమ పెంట్ హౌస్లు... కొన్నింటి పైనే చర్యలా...?

(మొదటి పేజీ తరువాయి..)



హౌస్ ను అక్రమంగా, నిర్మాణం చేపట్టారని కోర్టు ఉత్తర్వుల మేరకు జిహెచ్ఎంసి ఏ సి పి, రెవిన్యూ మరియు పోలీస్ అధికారుల ప్రొటెక్షన్ తో డ ా లి ్ఛ ఎ ే త ల ు చేపట్టారు.సామాన్యులకు ఒక్క న్యాయం, బడా బాబులకు మరో న్యాయమా, అంటూ స్థానికుల్లో అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి మొదలైంది.అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలో వందల కమర్షియల్ నిర్మాణాలు, సెట్ బ్యాక్స్ ,లేకుండా డివియేషన్ లేకున్నా ,నిర్మాణాలు జోరుగా చేపడుతున్నారు. హెచ్ఎండిఏ పర్మిషన్ తీసుకొని భవన నిర్మాణం చేపడితే భవనానికి ముందు వెనక, పక్కల ఖాళీ స్థలం తప్పనిసరి నిబంధనల ప్రకారం ఉండాలి, అనుమతి ప్లాన్ లో చూపిన మెరకే నిర్మాణం చేయాలి, అవన్నీ జాంతానై అంటూ బిల్డర్లు వంటెద్దు పోకడ పోతున్నారు. ఇంత తతంగం చేపడుతుంటే వాటి నిర్మాణాలపై యాక్షన్ ఎందుకు తీసుకోవడం లేదు అంటూ కాలనీలలో చర్చలు మొదలయ్యాయి.కోర్టు ఉత్తర్వులు రావడంతో అధికారుల్లో పరుగులు... అక్రమ పెంట్ హౌస్ ను కూల్చివేత్తలు చేపట్టాలి అని కోర్టు ఉత్తర్వులు రావడంతో పోలీస్ ప్రొటెక్షన్ రెవిన్యూ తో వాలిపోయి ఆ నిర్మాణాన్ని పూర్తిగా నేలమట్టం చేస్తున్నారు. వందల అక్రమ నిర్మాణాలు జరుగుతున్న గాని కంటిమీద రెప్పవాలకుండా కనుసైగలతో చూసి చూడనట్టు వెళ్ళిపోతున్న అధికారులు, ఇప్పటికైనా ఉన్నత అధికారులు అమీన్పూర్ జిహెచ్ఎంసి పట్టణ ప్రణాళిక విభాగం లో జరుగుతున్న అక్రమాలను దృష్టి సాదించి సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

రాజ్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మెదక్ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు.ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు.సమర్ధవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు.దేశభక్తిని చాటేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి సూచించారు.అగ్నిమాపక శకటం అందుబాటులో ఉండాలని ఫైర్ డిపార్ట్మెంట్ వారికి, అంబులెన్స్, ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్,అదనపు ఎస్ పి మహేందర్,డి ఆర్ ఓ భుజంగ రావు, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



### ఆటో, లారీ డ్రైవర్లు తప్పనిసరిగా

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**వాహనాలను జాగ్రత్తగా నడపాలి.**
**ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చాలి.**
**మద్యం సేవించి వాహనాలు నడపరాదు.**
**సీఐ వెంకటేష్.**



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాలతో సదాశివపేటలోని ఓ ఫంక్షన్ హాల్లో రోడ్ సేఫ్టీ పైన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ వెంకటేశం మాట్లాడుతూ రహదారి భద్రతానియమాలు, ప్రమాదాలనునివారించడానికి తీసుకోవలసిన జాగ్రతలు గురించి ఆటో, లారీ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదు. వాహనానికి సంబంధించిన అన్ని రకాల లైసెన్సు, పొల్యూషన్, ఇన్సూరెన్స్, లేకుండా డ్రైవింగ్ చేయకూడదు. రాంగ్ రూట్ లో వెళ్లకూడదన్నారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవ్ చేయకూడదు. వాహనాలను జాగ్రత్తగా నడపాలి, ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థలానికి చేర్చాలన్నారు. అతివేగంగా వాహనాలు నడపకూడదు. లైన్ క్రాసింగ్,లెఫ్ట్ సైడ్ నుండి ఓవర్ టేక్ చేయకూడదు. ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగీతం గ్రామంలో వాహనదారులకు రోడ్డు రవాణా నిబంధన కల్పించిన ఎస్సై



**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సింగితం గ్రామ చౌరస్తా లో రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్ నాయకత్వంలో అరియ్ అలీవ్ రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను నివారించడం మరియు ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం. ఈ సందర్భంగా విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, కార్ డ్రైవర్లు మరియు సాధారణ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదు, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకూడదు, వేగ నియంత్రణ పాటించడం, పాదచారులకు ప్రాధాన్యం ఇవ్వడం వంటి అంశాలపై వివరించారు. అలాగే మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు హెచ్చరిక జారీ చేశారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన చట్టపరమైన చర్యలకు మాత్రమే కాకుండా ప్రాణనష్టానికి కూడా దారి తీస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత మన అందరి బాధ్యత" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి, విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని పోలీస్ అధికారులు పిలుపునిచ్చారు ఈయొక్క కార్యక్రమంలో ఎస్సై చైతన్య కిరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్, ఆటోమేషన్ పై శిక్షణ

**పటాన్ చెరు మేజర్ న్యూస్**



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో జనవరి 19 నుంచి 23 వరకు 'ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్, ఆటోమేషన్' పై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో అధ్యాపకులు, విద్యార్థులు వాస్తవ-ప్రపంచ సెన్సార్ ఇంటర్ ఫేసింగ్ ను ఆచరణాత్మకంగా నేర్చుకుంటున్నారు. స్మార్ట్ ఎనర్జీ మానిటరింగ్ సిస్టమ్స్, ఇండస్ట్రియల్ గేట్ వే సొల్యూషన్స్ వంటి అప్లికేషన్లను అభివృద్ధి చేయడంలో ఈ నైపుణ్యాలను ఉపయోగిస్తారు. అంతేగాక, జాతీయ విద్యా విధానం 2023కు అనుగుణంగా పాఠ్యాంశాలను మెరుగుపరచడం, ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, ఆవిష్కరణలపై నైపుణ్యం-ఆధారిత విద్యకు ఈ శిక్షణ ఉపకరించనుంది. బెంగళూరులోని పైటెక్ టెక్నికల్ మేనేజర్ గోపాల్, ఎంబెడెడ్ సాఫ్ట్ వేర్ డెవలపర్ హరీష్ ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, ఈఈసీఈ అధ్యాపకులు, విద్యార్థులు ఇందులో చురుకుగా పాల్గొంటున్నారు. పైటెక్ డైరెక్టర్ అరుణ్ కుమార్ సింగ్, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి పర్యవేక్షణలో, డాక్టర్ పి.వి. రామకృష్ణ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# కాంట్రాక్టర్ల తీరుతో ప్రజా ధనం దుర్వినియోగం

**రోడ్డు ధ్వంసం పై చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు**



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ పరిధిలోని హనుమాన్ టెంపుల్ నుంచి పారిశ్రామిక వాడకు వెళ్లే మార్గంలో సంవత్సరం కూడా గడవకముందే వేసిన రోడ్డును ధ్వంసం చేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమృత్ స్కీం లో భాగంగా డ్రైనేజీ పైప్ లైన్ ఏర్పాటు చేసే ప్రక్రియలో కాంట్రాక్టర్లు కమిషన్లకు ఆశపడి సిసి రోడ్డును ధ్వంసం చేయడం పై స్థానికులు మండిపడుతున్నారు. కాగా డ్రైనేజీ పైప్ లైన్ కుడి కుంట పక్క నుంచి వేయాల్సి ఉండగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసేలా రోడ్డును ధ్వంసం చేస్తున్నారన్నారు. తిరిగి మళ్లీ కుంట నుంచి పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డును ధ్వంసం చేయడం ఏంటని కాంట్రాక్టర్లను ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు కోరుతున్నారు. రోడ్డును ధ్వంసం చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## దర్గాను సందర్శించి ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న సర్పంచ్



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామం సమీపంలోని దర్గా లో ఉర్సు ఉత్సవాల సందర్భంగా గ్రామ సర్పంచ్ మనీషా బాలరాజ్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు కులమతాలకతీతంగా శాంతి సమానత్వంతో మతసామరస్యం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మత పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పేదల ప్రభుత్వం

### సర్పంచ్ రేఖా వెంకట్ రెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డిలో మంగళవారం పిఎస్ ఆర్ గార్డెన్లో లబ్ధిదారులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ, టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా చెర్యాల గ్రామ సర్పంచ్ రేఖ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన లబ్ధిదారులు కళ్యాణ లక్ష్మి చెక్కులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రేఖ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్లపై కలెక్టర్ ఆదేశాలతో తనిఖీలు

## సూర్య కథనానికి కదిలిన యంత్రాంగం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

"కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోని అధికారులు" అనే శీర్షికతో సూర్య దినపత్రికలో సోమవారం ప్రచురితమైన కథనం పాఠకుల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్, అనుమతులను మించి అక్రమంగా వెంచర్లు, గేటెడ్ కమ్యూనిటీలు ఏర్పాటు చేస్తున్న వ్యవహారంపై వెంటనే చర్యలకు ఆదేశించారు. కలెక్టర్ సూచనలతో జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి, తహసిల్దార్ కొండాపూర్, పంచాయతీ, రెవెన్యూ అధికారులతో కూడిన బృందానికి నోటీసులు జారీ చేసి తనిఖీలు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. దీంతో మంగళవారం అధికారులు మండలంలోని మన్సాన్‌పల్లి, మహ్మదాపూర్, ముని దేవునిపల్లి, మల్కాపూర్ గ్రామ రెవెన్యూ శివారుల్లో పర్యటించి, గేటెడ్ కమ్యూనిటీ అనుమతి లేకుండా చుట్టూ ప్రహరీ గోడలు, గేట్లు నిర్మించిన అక్రమ వెంచర్లను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, చుట్టుపక్కల రైతుల పొలాలకు వెళ్లే రహదారులను వెంటనే ఓపెన్ చేయాలని వెంచర్ నిర్వాహకులకు అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి అంబిక, ఆర్ఐ పల్లంరాజు, ఎంపీఓ శ్రీనివాస్, సర్వేయర్ సుమలత, పంచాయతీ కార్యదర్శులు రజిని, రఘువీర్ గౌడ్, కిషోర్, నవీన్, జిపిఓ లు రాందాస్, పాండు, మునిదేవునిపల్లి సర్పంచ్ కృష్ణ పాల్గొన్నారు.


కలెక్టర్ ఆదేశాలు ....
పట్టించుకోని అధికారులు?

# నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

సంగారెడ్డి జిల్లా తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్, కార్యదర్శి జె. నాగరాజు, సంగారెడ్డి టౌన్ అధ్యక్షుడు వి. పండరి తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ మాట్లాడుతూ, ప్రభుత్వ వ్యవస్థలో నాలుగో తరగతి ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు ప్రజాపాలనలో అత్యంత విలువైనవని ప్రశంసించారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

# కాలనీవాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న మురుగు నీరు....

**డ్రైనేజీ వ్యవస్థ విఫలం... వీధుల్లో మురుగు నీరు..**

**వర్షం లేకపోయినా రోడ్లపై మురుగు ప్రవాహం...**

**తక్షణమే సమస్య పరిష్కరించాలంటూ... కమిషనర్ను కలిసిన మాజీ కౌన్సిలర్ చదువు మల్లేష్...**



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని కె ఎస్ ఆర్ కాలనీ టెంపుల్ రోడ్డుపై మురుగు నీరు, రోడ్డు పై ప్రవహిస్తూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, అని మంగళవారం అమీన్ పూర్ జిహెచ్ఎంసి కమిషనర్ ప్రదీప్ కుమార్ కు వినతిపత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్ చదువు మల్లేష్, ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మల్లేష్ మాట్లాడుతూ.. కాలనీలో రోడ్లపై మురుగు ఏరులై ప్రవహిస్తుంది. దోమలు, ఈగల బెడద పెరిగి కాలనీ ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని ఆయన అన్నారు. మురికి నీరు వీధుల్లో నిలిచిపోవడంతో పిల్లలు, వృద్దులు బయటకు రావడానికి జంకుతున్నారు. రోడ్లపై వాహన దారులు, పాదచారులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. కిలోమీటర్ల వ్యవధిలో ప్రవహి స్తున్న మురికి నీరు, తక్షణమే చర్యలు తీసుకొని మరమ్మత్తులు చేపట్టాలని, అయిన కోరారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం... డ్రైనేజీ పనుల్లో కాంట్రాక్టర్ల అలసత్యం స్పష్టమవుతుంది. సరైన పైప్ లైన్ నిర్మాణం లేక రోడ్లపై మురుగు ప్రవాహం. మూసుకుపోయిన మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడం సమస్య తిష్ట వేసింది. దుర్గంధంతో ప్రజారోగ్యానికి ముప్పు, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని స్థానికుల డిమాండ్ నెల రోజుల నుండి సమస్యతో తీవ్రంగా బాధపడుతున్నాం, అని అన్నారు.



# సేవే లక్ష్యంగా యువకుల మహోన్నత సంకల్పం

**కొండాపూర్ మేజర్ న్యూస్**

**తల్లిదండ్రుల ఆశయాలు కొనసాగింపు**



రూ. 15 లక్షలతో మూడు గ్రామాలకు ఉచిత వైకుంఠ రథం, ట్రాక్టర్‌వాటర్ ట్యాంక్డ త్వరలో అంబులెన్స్ గ్రామాల అభివృద్ధి, ప్రజాసేవే పరమావధిగా యువకులు ముందుకు వస్తే సమాజానికి ఎంతటి మేలు జరుగుతుందో నిరూపిస్తున్నారు గంగారం గ్రామానికి చెందిన సాజిద్, సద్దాం అన్నదమ్ములు. గంగారం మాజీ సర్పంచ్ రసీదా బేగం భర్త హుస్సేన్ గారి ఆశయాలను కొనసాగిస్తూ, తమ తల్లిదండ్రుల కోరిక మేరకు గ్రామాలకు సేవ చేయాలనే సంకల్పంతో మూడు గ్రామాల ప్రజల కోసం అరుదైన సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దాదాపు రూ. 15 లక్షల అంచనా వ్యయంతో ట్రాక్టర్ ఇంజిన్, వాటర్ ట్యాంక్‌తో పాటు వైకుంఠ రథాన్ని గంగారం, మహ్మదాపూర్, శివన్నగూడెం గ్రామాల ప్రజలకు ఉచిత సేవల కోసం అందుబాటులోకి తీసుకొచ్చారు.



అంతేకాకుండా, తదుపరి దశలో అంబులెన్స్‌ను కూడా ఉచితంగా ప్రజలకు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. శ్రీమంతులు కాకపోయినా, తమకు ఉన్నదాంట్లోనే ప్రజలకు సేవ చేయాలనే మహత్తర ఉద్దేశంతో లక్షల రూపాయలు వెచ్చించి ఈ సేవా కార్యక్రమాలు చేపట్టడం అందరి మనసులను హత్తుకుంటోంది. చిన్న వయసులోనే సమాజానికి ఉపయోగపడే విధంగా ఇంతటి సేవ చేయడం నిజంగా అభినందనీయం. మూడు గ్రామాల ప్రజలు ఇది తమ గ్రామాలకు దక్కిన పుణ్యమని కొనియాడుతూ, సాజిద్‌సద్దాం అన్నదమ్ములను ఆదర్శంగా తీసుకొని మండలంలోని యువత కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని కోరుతున్నారు. స్వార్థం లేని సేవే నిజమైన నాయకత్వమని మరోసారి రుజువు చేసిన ఈ యువకులు నేడు గొప్ప సమాజ సేవకులుగా గుర్తింపు పొందుతున్నారు.

# నీటి ఎద్దడి లేకుండా చూడాలి

## అధికారులకు ఎంపీడీఓ ఆదేశం



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**
గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూసే బాధ్యత ఆర్ డబ్ల్యు ఎస్, పంచాయతీ కార్యదర్శు లపై ఉందని ఎంపీడీఓ షగుప్తా ఇఫ్పత్ ఆదేశించారు. మంగళవారం నాడు మండల కేంద్రమైన న్యాల్కల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఆర్ డబ్ల్యుఎస్, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధుల సమన్వయం తో సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలోపెట్టుకొని తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం చేయరాదని, నిర్లక్ష్యం చేస్తే మాత్రం శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

**సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని చింతమడక గ్రామం లోని జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ బెంజరం రాజిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య సులోచన కొడుకులు చంద్ర రెడ్డి, నరసింహారెడ్డి, కొండల్ రెడ్డిలు ఎగ్జామ్ మెటీరియల్ ను అందజేసినట్లు ఎంఈఓ రాజిరెడ్డి తెలిపారు. మంగళవారం పాఠశాల విద్యార్థులకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లతా శంకర్ తో కలిసి వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం చేయడానికి మేము ఎప్పుడు ముందు ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన అంగన్వాడి కార్యక్రమం....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**



పిల్లలకు పోషకహారం ప్రాథమిక విద్య ఆరోగ్య సేవలు అందించడానికి అంగన్వాడి కేంద్రాలు దోహదపడతాయని సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, రిలయన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కళాబృందం ద్వారా ఆటపాటలతో మన ఊరు మన అంగన్వాడి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య హాజరై మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలు గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లులు అదనపు పోషకాహారం మరియు ప్రాథమిక ఆరోగ్య సేవలు తల్లి సంరక్షణ అందించడంలో అంగన్వాడి కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సెక్టార్ సిడిపిఓ రమాదేవి ఉపసర్పంచ్ దొంతి సత్తయ్య సూపర్వైజర్ మాధవి శ్రీలత నవన భాస్కర్ సరిత నరసింహారెడ్డి శ్రీనివాసు అంగన్వాడీ టీచర్లు భాగ్య పరిపూర్ణ కుమారి మనోహర్ శ్రీదేవి సిఆర్పి గౌతమి గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (గ్రాణుాఖ) ఆధ్వర్యంలో నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్,ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా ఐజుూ గారికి వారి కార్యాలయంలో ఇంచార్జ్ మేడం కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ్రాణుాఖ జిల్లా అధ్యక్షులు సందీప్,జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలు ఎటువంటి నిబంధనలు పాటించకుండా అక్రమంగా ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నాయన్నారు. ఇంకా 202526 విద్యా సంవత్సరం ముగియకముందే వచ్చే విద్యా సంవత్సరం అనగా 202627 సంబంధించిన అడ్మిషన్లను అక్రమంగా చేర్చుకుంటున్నారన్నారు. మాఫియా తరహాలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు లక్షలాది రూపాయల ఫీజులను ముందస్తుగానే వసూలు చేస్తున్నాయన్నారు. అదేవిధంగా విద్యాహక్కు చట్ట ప్రకారం 25% అడ్మిషన్లను పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలి. కానీ అమలు చేయడం లేదు. ల ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో తనిఖీలు నిర్వహించాలని నిబంధనలను పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# కోహిర్ విద్యుత్ శాఖ ఎఈ సంతోష్ కుమార్

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



నియోజకవర్గంలోని కోహిర్ మండల విద్యుత్ శాఖ ఎఇగా బి. సంతోష్ కుమార్ విధులు నిర్వహిస్తున్నారు. బదిలీ పై వచ్చిన విద్యుత్ శాఖ అధికారికి ఆశాఖ అధికారులందరు ఆయనను సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు ప్రశాంత్, తాహేర్ పాషా, గోపాల్, కిష్టయ్య, రాజేష్, నర్సింహులు, కుత్బుద్దీన్ పాల్గొన్నారు

# మునిపల్లి ఇంచార్జి ఎంపీడీఓగా అంజయ్య

**మునిపల్లి, సూర్య మేజర్ న్యూస్ :**

కోహీర్ సూపరింటెండెంట్ గా పని చేస్తున్న అంజయ్య మునిపల్లి ఇంచార్జి ఎంపీడీఓగా బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకు మునిపల్లి ఎంపీడీఓగా పని చేసిన హరినందన్ రావు కల్హేర్ కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో కోహీర్ సూపరింటెండెంట్ గా పని చేస్తున్న అంజయ్యకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

# నేడు జహీరాబాద్ లో అరైవ్.. అలైవ్ ప్రోగ్రామ్

## హాజరు కానున్న జిల్లా సబ్ కోర్టు జడ్జి, ఎస్పీ ఎస్పీ

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా అరైవ్.. అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 21 (బుధవారం) ఉయదం 10:30గంటలకు జహీరాబాద్ పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ హాల్ లో ప్రజలకు, వాహనదారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హద్నూర్ ఎస్ సుజిత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సబ్ కోర్టు జడ్జి , జిల్లా ఎస్పీ హాజరవుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని అరైవ్..అలైవ్ కార్యక్రమంపై అవగాహన పెంచుకోవాలని కోరారు.

# నేడు యాంత్రీకరణపై రైతులకు అవగాహన

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

వ్యవసాయ యాంత్రీకరణపై బుధవారం ఉదయం 10గంటలక మండల కేంద్రమైన న్యాల్కల్ రైతు వేదిక లో మండల రైతులకు అవగాహన సదస్సు ఉందని ఏవో అభినాష్ వర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా రైతులకు సబ్సిడీపై, పిచికారి చేసే యంత్రాలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు స్ప్రేయర్లు రోటవేటర్లు , అల్టిమేటర్లు అవసరం ఉంటే వెంటనే తమ ఏఈఓని సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# ద స్టార్ ఫంక్షన్ హాల్ గ్రాండ్ ఓపెనింగ్ లో పాల్గొన్న ,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలో నూతనంగా నిర్మించిన (ద స్టార్ ఫంక్షన్ హాల్) ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించినారు. ముస్లిం సోదరులు మంత్రి దామోదర్ రాజనర్సింహ ను శాలువా పూలమాలలతో సత్కరించినారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పి సంగమేశ్వర్ ,ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, మాజీ ఎంపీటీసీలు ,జడ్పిటిసిలు , సర్పంచులు ,సీనియర్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా నరసింహుని కళ్యాణం

## -జనసంద్రమైన పుల్లూరు బండ





**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

మాఘ అమావాస్యను పురస్కరించుకుని పుల్లూరు బండపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడవ రోజు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తజన సంద్రంతో కిటకిటలాడింది. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు అంక్షా రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పుల్లూరు క్షేత్రం ఎంతో మహిమాన్వితమైనదని, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో ఆర్టీఏ మెంబర్ సూర్యవర్మ, టీపీసీసీ మెంబర్ దర్గిపల్లి చంద్రం, ఆలయ కమిటీ చైర్మన్ కనకయ్య గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు గరిపల్లి రాములు, గరిపల్లి వెంకట్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఐరెని అంజిరెడ్డి, పూల్లూరి శివకుమార్, గుర్రం రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో దుద్దెడ విజయం

**కొండపాక, మేజర్ న్యూస్ :**



అనంతుల ప్రశాంత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివంగత మాజీ ఎంపీపీ అనంతుల శారద జ్ఞాపకార్థం 15 రోజులుగా జరుగుతున్న కొండపాక మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20 జట్లు పాల్గొనగా కొండపాక, దుద్దెడ గ్రామానికి చెందిన జట్లు ఫైనల్ కు చేరాయి. మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో దుద్దెడ గ్రామ జట్టు విజయం సాధించింది. కొండపాక జట్టు రన్నర్ గా నిలిచింది. గెలుపొందిన దుద్దెడ జట్టుకి 50 వేల రూపాయలు, రన్నర్ గా నిలిచిన కొండపాక జట్టుకి 25 వేల రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోఫీని ట్రస్ట్ చైర్మన్ అనంతుల ప్రశాంత్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ అనంతుల ప్రశాంత్ మాట్లాడుతూ 15 రోజులపాటు నిర్వహించినటువంటి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్న జట్లు అద్భుత ప్రదర్శన కనబరిచాయన్నారు. భవిష్యత్తులో కూడా ట్రస్ట్ తరఫున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# శంకరయ్య మృతి సీపీఐ పార్టీకి తీరని లోటు

**చేర్యాల /మేజర్ న్యూస్ ......**



చేర్యాల : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) చేర్యాల పట్టణ సీనియర్ నాయకుడు ముస్త్యాల శంకరయ్య (75) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతి పట్ల సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మంగళవారం పార్థివ దేహాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి పరామర్శించి ఓదార్చారు. సంతాపం ప్రకటించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కార్యకర్తగా ఉంటూ ఏఐటీయూసీ, బీకేఎంయూ సంఘాలలో పదవుల్లో పనిచేస్తూ చేర్యాల ప్రాంతంలో జరిగిన అనేక ఉద్యమాలతో కీలక పాత్ర పోషించి సీపీఐ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. శంకరయ్య మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని, వారి ఆశయ సాధన కోసం పనిచేస్తామని పేర్కొన్నారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, రామగల్ల నరేష్, మండల కోశాధికారి నంగి కనకయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్శన్, గోమారపు నర్సయ్య, మాజీ మావోయిస్టు పార్టీ నాయకుడు ఆరే సాయన్న తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి కొమ్మూరి ఆర్థిక సహాయం



**చేర్యాల మేజర్ న్యూస్ ....**

చేర్యాల మండలం నాగపురి గ్రామంలో ఎస్.సి. కాలనికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మల్లిగారి బాల్ నర్సు సోమవారం రోజున మధ్యాహ్నం హఠాత్తుగా మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న జనగామ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వారి కుటుంబాన్ని ఫోన్ లో పరామర్శించి, కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.నిరుపేద అయిన వారి కుటుంబానికి నాగపురి గ్రామ కాంగ్రెస్ పార్టీ తరుపున గుంటిపల్లి నర్సిములు పది వేలు రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు.ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చెన్నమల్లు బాబు, జీడాల సురేష్, ,బండకింది మురళీ, బుచ్చేల్లి నర్సింహులు , బీమ రాజు, సాంబనిమల్లేశం, సాంబనీమహేందర్, పంతంగీయాదగిరి, రంగుధర్మయ్య, నరసింగరావు, కనకయ్య, రవి, ప్రశాంత్ ,రాజు, కృష్ణ, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

# దుర్గమ్మ ఆలయంలో చోరీ.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు మండలంలోని మర్మాముల గ్రామంలో గల దుర్గమ్మ ఆలయంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. మద్దూర్ ఎస్సై ఆసిఫ్ తెలిపిన వివరాల ప్రకారం దుర్గమ్మ ఆలయంలో దొంగలు చొరబడి అమ్మవారి మెడలో ఉన్న పది తులాల వెండి ఆభరణాలతో పాటు హుండీ పగలగొట్టి అందులో ఉన్న నగదును ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఘటన స్థలాన్ని ట్రైనీ ఐపీఎస్ ఆయేషా ఫాతిమా, చేర్యాల సీఐ రమేష్, క్లూస్ టీం సభ్యులు సందర్శించి ఆధారాలు సేకరించారు. గ్రామ సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆసిఫ్ తెలిపారు.

# వికలాంగులకు రాజకీయ అవకాశం కల్పించండి

**చేర్యాల/ మేజర్ న్యూస్**



వికలాంగులకు రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరుతూ తెలంగాణ వికలాంగుల వేదిక సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వికలాంగులకు రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని,మున్సిపల్ ఎన్నికలు మన సమాజ భవిష్యత్తును నిర్ణయించే ముఖ్యమైన ఘట్టాలనీ,ఈ ఎన్నికలలో,శారీరక సవాళ్లను ఎదుర్కొంటున్న వికలాంగులకు తగిన ప్రాధాన్యత కల్పించడం మనందరి బాధ్యత అనీ,అంగవైకల్యం శారీరకానికే కానీ మనసుకు కాదని,మున్సిపల్ ఎన్నికలలో వికలాంగులకు సానుభూతితో కాకుండా నమ్మకముతో ఒక అవకాశాన్ని కల్పించాలని ప్రజలను కోరారు. వికలాంగులకు సరైన అవకాశం కల్పిస్తే,వారు సమాజానికి ఎంతో సేవ చేయగలరనీ,వారి సేవలను ప్రజలంతా గుర్తించి రాజకీయాల్లోకి ప్రోత్సహించాలన్నారు. చేర్యాల మున్సిపల్ ఎన్నికలలో,వికలాంగుల పక్షాన నిలబడి,సమానత్వం అలాగే భాగస్వామ్యం కలిగిన సమాజాన్ని నిర్మించడానికి ప్రజలంతా కృషిచేసి వికలాంగుల హక్కులను కాపాడాలని విన్నపించాడు. అలాగే వికలాంగులు తమ అపారమైన సామర్థ్యాన్ని అలాగే నాయకత్వ లక్షణాలను నిరూపించుకోవడానికి రాజకీయ రంగాల్లోకి ఒక వేదికగా ఉపయోగించుకోవాలనీ వికలాంగులకు తెలిపాడు.

# బెక్కల్ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు.....

**మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్...**



దూళ్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి పర్యవేక్షణలో మంగళవారం ఆలయ హుండీని లెక్కించారు. ఆలయ హుండీ ద్వారా 1,80,398 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో కొమ్మెర శ్రీధర్ రెడ్డి తెలిపారు. కొబ్బరికాయల అమ్మకం కోసం వేసిన టెండర్ ద్వారా 40వేలు, లడ్డు ప్రసాదాల అమ్మకం కోసం టెండర్ ద్వారా 5500 కు దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ ఆదాయాన్ని దూళ్మిట్ట ఎస్బిఐ బ్యాంకులో దేవాలయం అకౌంట్లో జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు బెక్కల్ గ్రామ సర్పంచ్ నల్లగొప్పుల రేణుక రాములు, ఉప సర్పంచ్ ఆరె అరవింద్, పంచాయతీ కార్యదర్శి మహేందర్, జిపిఓ వెంకటేశం, హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు సునిత, సంతోష్ కుమార్, ఆలయ అర్చకులు సిద్దాపురం శివప్ప, మాజీ ఎంపీటీసీ గుండె చంద్రయ్య, మాజీ చైర్మన్ లు లింగారెడ్డి, చొప్పరి మల్లేశం, వార్డు సభ్యులు కంకణాల సంపత్, గుండె ఉదయ్ కుమార్, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనతోనే గ్రామాల అభివృద్ధి.....

## డిసిసి అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**



కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్రామాల అభివృద్ధి సాధ్యమని సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఎస్సీ గ్రాండ్స్ నుండి మంజూరైన సిసి రోడ్ల డ్రైనేజీ పనులను మంగళవారం తూంకుంట ఆంక్షరెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం,గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత మన అందరిపై ఉందని కాంగ్రెస్ ప్రభుత్వ నుండి సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఆమె వెంట మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య ముదిరాజ్ ఉప సర్పంచ్ దొంతి సత్తయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివలింగ్ కృష్ణమూర్తి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొంతం కరుణాకర్ వార్డ్ మెంబర్ శ్రీను తిరుపతి బాల నర్సు తదితరులు ఉన్నారు.

# యుద్ధం నివారించిన వాసవీ మాత

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



యుద్ధం వద్దు శాంతి మార్గం ద్వారానే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ ఉదంతం రుజువు చేసిందని నంగునూరు వైశ్య సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు మల్యాల భాస్కర్, ఇరుకుల్ల రాజు అన్నారు. మాఘ శుద్ధ విదియ రోజున శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని నంగునూరులోని ఆర్య విషయ సంఘం కార్యాలయంలో మంగళవారం వాసవీ కన్యకా పరమేశ్వరి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కన్యకాపరమేశ్వరి మాతాను విష్ణువర్ధనుడు అనే రాజు పెళ్లి చేసుకునేందుకు దండ యాత్రకి సిద్ధం అయినపుడు వాసవీ మాత తండ్రి కుసుమ శెట్టి రాజు 102 గోత్రికుల పెద్దలతో సిద్ధం అవడంతో యుద్ధాన్ని నివారించేందుకు కన్యకా పరమేశ్వర ఆత్మార్పణ చేసుకుందని తెలిపారు. ప్రపంచం అంతా యుద్ధ వాతావరణం పోయి సోదర భావంతో ఉండాలని ఈ ఉదంతం చాటి చెబుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరీ సత్యం, మల్యాల వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యశస్వి ఉపకార వేతనాలకు ఎంపికైన పాలిటెక్నిక్ విద్యార్థులు

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



జాతీయ స్థాయి యశస్వి ఉపకార వేతనాలకు రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు ఆరుగురు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ అలుగోజు గోవర్ధన్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఉప్పల హర్షిత, అందె మణిధీర్, నల్ల శ్రీవర్ష, నీలి నవ్యశ్రీ, కోల మనస్విని, బండి ప్రవీణ్ లు 2024-25 విద్యా సంవత్సరానికి జాతీయ స్థాయి యశస్వి ఉపకార వేతనాలకు ఎంపిక అయ్యారని చెప్పారు. వారికి సంవత్సరానికి ఒక్కొక్కరికి రూ.30 వేల చొప్పున ఉపకార వేతనం లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భముగా ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు అభినవ్, రాజు, సయ్యద్ షెహబాజ్, ఏవో శ్రీ రాజేష్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# నూతన పాలకవర్గానికి సన్మానం....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మండలంలోని జాల పల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గానికి గ్రామంలోని యుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయ బృందం మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మద్దూరు మండలం తాజా మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ కోట నరేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పాఠశాలలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో చదువుకోవాలనే ఆసక్తి గల విద్యార్థులు ఫిబ్రవరి 28 లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆరవ తరగతిలో 100 సీట్లు, ఏడు నుంచి పదవ తరగతి లలో మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓసీలకు 200 రూపాయలు, ఇతరులకు 125 రూపాయల ఫీజు ఉంటుందని తెలిపారు. ఈ దరఖాస్తులు ఇంటర్నెట్ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని మండల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బీర కాయల తిరుపతి

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నంగునూరు మండలం రాజగోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు బీర కాయల తిరుపతి ఎన్నికయ్యారు. హైదరాబాదులోని నారాయణగూడ కేషవ మెమోరియల్ పాఠశాలలో జరిగిన తపస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీర కాయల తిరుపతి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి అప్పగించినందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో యూనియన్ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడతానని తెలిపారు.

# మునిపల్లి ఇంచార్జి ఎంపీడీఓగా అంజయ్య

**మునిపల్లి, సూర్య మేజర్ న్యూస్ :**

కోహీర్ సూపరింటెండెంట్ గా పని చేస్తున్న అంజయ్య మునిపల్లి ఇంచార్జి ఎంపీడీఓగా బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకు మునిపల్లి ఎంపీడీఓగా పని చేసిన హరినందన్ రావు కల్హేర్ కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో కోహీర్ సూపరింటెండెంట్ గా పని చేస్తున్న అంజయ్యకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

# హరీష్ రావు పై విచారణ కక్ష సాధింపు చర్య



## : దేవి రవీందర్

**కొండపాక, మేజర్ న్యూస్ :**
ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, డైవర్షన్ రాజకీయాలు చేస్తూ ఫోన్ టాపింగ్ కేసులో హరీష్ రావుని కుట్రతో ఇరికించే ప్రయత్నం జరుగుతోందని రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ దేవి రవీందర్, రైతుబంధు సమితి మాజీ మండల కోఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్యలు అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట చౌరస్తాలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఉద్యమ సమయంలో ఎన్నో అక్రమ కేసులను నిర్భయంగా ఎదుర్కొని తెలంగాణ ప్రజల కోసం పోరాడిన వ్యక్తి హరీష్ రావు అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని, ప్రజా సమస్యలపై పోరాడుతున్న హరీష్ రావుని ఇబ్బంది పెట్టడం ఇకనైనా మానుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హరీష్ రావు ప్రజల కోసం పాటుపడే నాయకుడని, ఉద్యమ కాలం నుంచి ఎన్నో అక్రమ కేసులను ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ నేతల పిట్ట బెదిరింపులకు ఆయన భయపడరన్నారు. ప్రలోభాలతో మభ్యపెడుతూ అక్రమ కేసులు పెడుతూ ఆనందపడుతున్న ప్రభుత్వానికి రాబోయే కాలంలో ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. అమలు కానీ 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు కథలు చెబుతూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని, ఇకనైనా తప్పుడు కేసులను విరమించుకొని ప్రజల కోసం పని చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాత్ పల్లి మాజీ సర్పంచ్ బచ్చలి మైపాల్ , ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ చిరంజీవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దొమ్మాట చంద్ర శేఖర్, కోడెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో గజ్వేల్ నియోజకవర్గానికి రూ 1000 కోట్ల ప్రభుత్వ నిధులు

## - గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి
## - రైతులు ప్రభుత్వ పథకాల కోసం ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలి




**గజ్వేల్, మేజర్ న్యూస్ :**
రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గజ్వేల్ నియోజకవర్గానికి వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల కింద రూ 1000 కోట్లకు పైగా నిధులు మంజూరైనట్లు మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ధర్మారెడ్డి పల్లి, గజ్వేల్ లో జరిగిన వివిధ కార్యక్రమాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇక్కడి ప్రజలు కేసీఆర్ ను నమ్మి ఓటేసినప్పటికీ అందుబాటు లో ఉండకపోగా, ఎక్కడి సమస్యలు అక్కడే నిలిచిపోయినట్లు విమర్శించారు. ముఖ్యంగా ముంపు గ్రామాల ప్రజలకు కెసిఆర్, హరీష్ రావులు అరచేతిలో వైకుంఠం చూపి నట్టేట ముంచగా, వారి తొత్తులు నిర్వాసితుల నిధులు మింగేసినట్లు ఎద్దేవా చేశారు. కాగా జీతభత్యాల కోసమే ఎమ్మెల్యే పదవి పట్టుకొని కేసీఆర్ వేలాడుతుండగా, కాంగ్రెస్ కు అండగా నిలిస్తేనే గజ్వేల్ అభివృద్ధి సాధ్యపడుతుందని పేర్కొన్నారు. అయితే గజ్వేల్ నియోజకవర్గానికి సీఎం రేవంత్ రెడ్డి అవసరమైన నిధులు ఇస్తుండగా, ముంపు బాధితుల సమస్యల పరిష్కారం తమతోనే సాధ్యపడుతుందని తెలిపారు. ముఖ్యంగా అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అందజేస్తుండగా, ఆరు గ్యారెంటీలలో భాగంగా పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించాలని, అందుకు భిన్నంగా కెసిఆర్ కు ఓటు వేస్తే సిద్దిపేటలో మాత్రమే అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. సీసీ రోడ్ల కోసం అడిగిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి రూ 18 కోట్ల నిధులు మంజూరీ చేసినట్లు చెప్పారు. రైతులు ప్రభుత్వ పథకాల కోసం ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలని, పదవి ఉన్నా, లేకపోయినా గజ్వేల్ ప్రజలతోనే తన జీవితం ముడిపడి ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అంక్షా రెడ్డి, ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పెద్దిరెడ్డి అశోక్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శిలు మొనగారి రాజు, నక్క రాములు గౌడ్, నేతలు సుఖేందర్ రెడ్డి, ఊడేం శ్రీనివాస్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కప్ప భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ అధికారికి సర్పంచ్ సన్మానం.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**
మద్దూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో మద్దూరు మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో బూరెల రామకృష్ణకు గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం శాలువా కప్పినంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణను గ్రామ సర్పంచ్ దామర మల్లేశం కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, గ్రామ ఉపసర్పంచ్ షకిల్, వార్డు సభ్యులు శ్రీకాంత్, ఏఈఓ రాజు, గ్రామస్తులు కంటారెడ్డి మధుసూదన్ రెడ్డి, బూరుగు నరసింహులు గౌడ్, బోయిని మనోహర్, కోడూరి రబ్బాని, తదితరులు పాల్గొన్నారు.

# గోర్ సేన దుబ్బాక మండల అధ్యక్షులుగా పాతులోత్ శ్రీనివాస్ నాయక్....

**దుబ్బాక మేజర్ న్యూస్...**



దుబ్బాక మండల కేంద్రంలో గోర్ సేన మండల ఎన్నికలు సిద్దిపేట జిల్లా గోర్ సేన ఉపాధ్యక్షులు బానోత్ సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో దుబ్బాక మండల గోర్ సేన కమిటీని ఏర్పాటు చేశారు.ఉపాధ్యక్షులుగా మాలోత్ భాస్కర్ నాయక్ క్యాసియర్. కార్యదర్శి మాలోత్ సంతోష్. కార్యదర్శి బానోత్ రవి రెడ్యా నాయక్ కార్యదర్శి మాలోత్ మోహన్ నాయక్ కార్యదర్శి అజ్మీరా నారాయణ నాయక్ కార్యవర్గ సభ్యులుగా మాలోత్ రాజు నాయక్ బానోత్ సంతోష్ నాయక్ బానోత్ రమేష్ నాయక్ బానోత్ హరిబాబు నాయక్ అజ్మీరా లక్ష్మన్ నాయక్ మాలోత్ బిల్యా నాయక్ భూక్యా మోహన్ నాయక్ అజ్మీరా రమేష్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా గోర్ సేన దుబ్బాక మండల అధ్యక్షునిగా ఎన్నికైన పాతులోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు శక్తివంచన లేకుండా సంఘం కోసం పని చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గోర్ సేన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కూడ వెళ్ళి రామలింగేశ్వరునికి పూజలు నిర్వహించిన రామకోటి రామరాజు దంపతులు...

**దుబ్బాక మేజర్ న్యూస్...**

## దక్షిణ కాశిగా విరాజిల్లుతున్న కూడ వెళ్ళి రామలింగేశ్వర స్వామి... భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు..

దక్షణ కాశిగా విరాజిల్లుతున్న దుబ్బాక మండలం కూడవెల్లి గ్రామంలోని కూడెల్లివాగు సమీపాన వెలిసిన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామిని మంగళవారం నాడు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు దంపతులు దర్శించుకున్నారు ఆలయం అర్చకులు సాకేత్ శర్మ ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ ఇక్కడ శ్రీరాముడు స్వయంగా శివలింగాన్ని ప్రతిష్టించారని ప్రతీతి. అందుకే రామలింగేశ్వర క్షేత్రంగా భక్తులు పిలుస్తున్నారన్నారు. కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా భక్తులు కోల్చుకుంటున్నారన్నారు. అనంతరం ఆలయం కమిటీ చైర్మన్ ఊషయ్యగారి రాజిరెడ్డి రామకోటి రామరాజును దేవాలయంలో ఘనంగా సన్మానించారు.



# కాంగ్రెస్లో చేరిన మాజీ టిఆర్ఎస్ కౌన్సిలర్ మామిడి వెంకటేష్

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

తూప్రాన్ : మేజర్ న్యూస్



తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని మున్సిపల్ రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ మామిడి వెంకటేష్ బీఆర్ఎస్ పార్టీ నుండి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో 150 మంది కార్యకర్తలు తో కాంగ్రెస్ పార్టీలో చేరారు..ఆయనతోపాటు కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవాలయ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, శ్రీశైలం గౌడ్. నంద్యాల శ్రీనివాస్, కొడిపాక నారాయణ గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,విశ్వరాజ్,దీపక్ రెడ్డి కొక్కొండ శ్రీధర్ రెడ్డి , మాజీ వార్డ్ నెంబర్ దుర్గం నాగేష శ్రీధర్ రెడ్డి, మోత్కు దుర్గాప్రసాద్, పురం రవి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పోచమ్మ తల్లికి బోనాలు...

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్



పెద్ద శంకరంపేట లోని ప్రియాంక కాలనీలో పోచమ్మ తల్లి అమ్మవారికి మహిళలు అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు. మంగళవారం ప్రియాంక కాలనీలో నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో అమ్మవారికి ఉదయం నుండి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. భాజా భజంత్రీలతో మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని కాలనీలో పురవీధుల గుండా ఊరేగింపుగా దేవాలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.మహిళలు అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించి ప్రత్యేకంగా మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులందరికీ అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో ప్రియాంక కాలనీ వాసులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను రైతులందరూ నమోదు చేసుకోవాలి... ఏవో కృష్ణ

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్



ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని పెద్ద శంకరంపేట మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కమలాపూర్ గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు ప్రత్యేకమైన గుర్తింపు నంబర్ వస్తుందని పీఎం కిసాన్ ఫసల్ బీమా యోజన తదితర డబ్బులు నేరుగా జమ అవుతాయన్నారు. మండలంలో 16,500 మంది రైతులు ఉన్నారని ఇప్పటివరకు 45 శాతం మంది రైతులు మాత్రమే నమోదు చేయించుకున్నారు అన్నారు రైతులు మీసేవ ద్వారా మీ ఆధార్ బ్యాంకు పాస్ పుస్తకం పట్టా పాస్ పుస్తకం నమోదు చేస్తే 11 అంకెల గుర్తింపు సంఖ్య వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంట్ల సుజాత రాములు ఏఈవోలు వినీత్ అఖిల్ సుభాష్ దానికి రైతులు తదితరులు పాల్గొన్నారు..

# సామూహిక వాసవిమాత పారాయణం

పెద్దశంకరంపేట మేజర్ న్యూస్



వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు స్థానిక ఆర్యవైశ్య సంఘం భవనంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధర్యంలో మహిళలు సామూహిక పారాయణం పఠించారు. వాసవి మాత చిత్ర పటం ఏర్పాటు చేసి వేద బ్రాహ్మణులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి పీఠం ఎదుట పారాయణం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అహింసా మార్గమే మానవాళికి శ్రేయస్కరమని, ప్రాణం కన్నా మానమే మిన్న అని ఆత్మార్పణ చేసి చరిత్రలో తొలిత్యాగశీలిగా ఆర్యవైశ్యుల ఇలవేలు వాసవి కన్యకాపరమేశ్వరీ అని అన్నారు. ఈకార్యక్రమంలో మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాగం అర్చన. కన్నయ్యగారి సంధ్య, తదితరులున్నారు,

# పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా.....

## -8 మందిపై కేసు నమోదు....



కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...

పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో ఎనిమిది మందిపై కేసులు నమోదు చేసిన కుకునూరుపల్లి పోలీసులు. ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన కథనం మేరకు చిన్న కిష్టాపూర్ గ్రామానికి చెందిన 8 మంది చుట్టుపక్కల గ్రామాలనుండి రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకి సేకరించి ఇతర ప్రాంతాలలో ఎక్కువ ధరకు అమ్ముతున్నారు.మంగళవారం నమ్మదగిన సమాచారంతో సిద్దిపేట విజిలెన్స్ అధికారులు కుకునూరుపల్లి మండలం చిన్న కిష్టాపూర్ గ్రామంలో ఆటోల నుండి లారీలో కి లోడ్ చేస్తున్న సమయంలో 60 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని గ్రామం చెందిన ఎనిమిది మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో మహిళలు కూడా ఉన్నారు.

# మంత్రి దామోదర రాజనర్సింహ ను కలిసిన మాజీ కో ఆప్షన్ సభ్యులు



రేగోడు సూర్య మేజర్ న్యూస్:

వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మంగళవారం రేగోడు మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు చోటు మియా వట్ పల్లి మండలంలో ఓ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రిని కలవడం జరిగిందని తెలిపారు. సర్పంచ్ గా గెలుపొంది మరియు మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా పర్వీన్ సుల్తానా చోటు మియా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మంత్రి చోటు మియా ను అభినందించి ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండు గంజాయి పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

రేగోడు మేజర్ న్యూస్:



ఎండు గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.మంగళవారం రేగోడు మండలంలోని తాటిపల్లి కమాన్ వద్ద పై అధికారుల ఆదేశానుసారం నమ్మదగిన సమాచారంతో గంజాయిని ఎక్సైజ్ సీఐ గాంధీనాయక్ సిబ్బందితో పట్టుకున్నట్లు సమాచారం. ఎక్సైజ్ అధికారుల కథనం ప్రకారంగంజాయి అమ్మకం,కొనుగోలు జరుగుతుందని విశ్వసనీయ సమాచారం మేరకు తాటిపల్లి కమాన్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా 985 గ్రాముల ఎండు గంజాయి తరలిస్తున్న వారిని పట్టుకున్నామని తెలిపారు. మండల పరిధిలోని లింగంపల్లి గ్రామనికి చెందిన విఠల్ రావు,శ్యామ్ రావు రఘునాథరావును పట్టుకుని వారి వద్ద నుండి లక్షరూపాయల విలువ చేసే ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ రైడ్ లో ఎక్సైజ్ అధికారులు ఎస్సైయాదయ్య, సిబ్బంది అలీం,గోపాల్, అనిల్, ఉమా, వివేక్ లు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

(మొదటి పేజీ తరువాయి..)

పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బగా, ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, పోతిరెడ్డిపల్లి ఉప సర్పంచ్, సిట్టింగ్ మాజీ కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి తన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో, మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో పొన్న రాజేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా హరీష్ రావు కేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు పొన్న రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి, మాణిక్ రెడ్డి, దస్తగిరి, ఇంతియాజ్, మధు, నర్సింలు , జవాన్ గిరి, వారితో పాటు వంద మంది యువకులు ఉన్నారు. ఒఅధికార పార్టీ అయిన కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు జరగడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒకాంగ్రెస్ పార్టీలో పాత నేతలకు తగిన గుర్తింపు లేకపోవడం, గౌరవం లేకపోవడం, స్థానిక నాయకులు స్వార్థ రాజకీయాల కోసం పార్టీని వాడుకుంటున్నారనే అసంతృప్తి కారణంగానే తాము పార్టీ మారుతున్నామని పలువురు నేతలు పేర్కొన్నారు.ఈ చేరికలతో సంగారెడ్డి రాజకీయాల్లో బిఆర్ఎస్ మరింత బలపడగా,"సంగారెడ్డి గడ్డపై ఎగరేది గులాబీ జెండానే" అన్న నినాదం మరోసారి ప్రతిధ్వనించింది.కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, ౧చీ+ూా మాజీ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, హక్కీమ్, ఆర్ వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, చింత సాయినాథ్, మధుసూదన్ రెడ్డి, విఠల్, మనోహర్ గౌడ్, హరి వర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...



.రాబోయే వేసవిలో జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు జిల్లావ్యాప్తంగా పంప్ సెట్లు, పనిచేస్తున్న బోర్‌వెల్‌ల పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. మైనర్ రిపేర్ల కోసం చెక్‌లిస్ట్ తయారు చేసి గుర్తించిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాలలో అందుబాటులో ఉన్న అగ్రికల్చర్ బోర్లు, ఇతర నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి వేసవిలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖలు సంయుక్తంగా జాయింట్ ఇన్‌స్పెక్షన్లు నిర్వహించి సమస్యలు ఉత్పన్నం కాకముందే పరిష్కరించాలని స్పష్టం చేశారు.

లెస్ ప్లాస్టిక్,లెస్ పేపర్,లెస్ పవర్ ను సమర్థవంతంగా అమలు చేయాలి.

ప్లాస్టిక్ వినియోగం లేకుండా చూడాలని,కార్యాలయాల ఫైల్స్ అన్ని ఈ ఆఫీసు లో ఉండాలని,ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగం తగ్గించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,డి ఆర్ ఓ భుజంగ రావు,మెదక్ ఆర్ డి ఓ రమాదేవి,జిల్లా అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, మండల పరిషత్ అధికారులు, హౌసింగ్ ఏఈలు,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం ను ఘనంగా నిర్వహించాలి

## పెద్ద ఎత్తున యువత పాల్గొనాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...



జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.మంగళ వారం కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..జనవరి 25 మెదక్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహణ ఉంటుందన్నారు.. 18 సంవత్సరాల నిండిన ప్రతి యువత తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడం భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు పాత్రను బలపరచడం లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.18 సంవత్సరాల నిండిన యువత అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో



తమ పేరును నమోదు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత ఓటింగ్‌లో చురుకుగా పాల్గొనడం ద్వారా బలమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులు అందజేయడం, ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో ఓటరు పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ డి ఆర్ ఓ భుజంగ రావు,మెదక్ ఆర్ డి ఓ రమాదేవి,ఎన్నికల అధికారులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను శాశ్వతంగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....




మంగళవారం కొల్చారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కొల్చారం మండల తహసిల్దార్ కార్యాలయం ,ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బూతు లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. తాహాసిల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తులతో పాటు పలు రికార్డులను తనిఖీ చేశారు. భూ రికార్డులు భద్రత పరచడం కోసం తహసిల్దార్ కు పలు సూచనలు సలహాలు అందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ సేలబస్ ను అడిగి తెలుసుకున్నారు. డ్రాప్ అవుట్ లు ఉండొద్దని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఇంటర్ విద్యలో అత్యధిక ఫలితాలు సాధించాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని, సరైన సమయంలో సిలబస్ పూర్తి చేసి పరీక్షలకు సిద్ధం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,కాలేజీ ఉపన్యాసకులు,విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపైకి మురుగునీరు.. హోటల్ యజమానికి జరిమానా

జిన్నారం మేజర్ న్యూస్:




గ్రేటర్ బొల్లారం పారిశ్రామికవాడలోని ఎస్ బి ఐ ముందుగల ఓ హోటల్ నిర్వాహకులు యదేచ్ఛగా రోడ్డుపైకి మురుగు నీటిని విడుదల చేస్తున్నారని దీంతో రహదారిపై రాకపోకులకు ఇబ్బందులకు గురవాల్సి వస్తోందని స్థానికులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు విషయం తెలుసుకున్న శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ హోటల్ నిర్వాహకుల పై మండిపడ్డారు. బహిరంగ ప్రదేశాలు రోడ్లపై ఇష్టారితిన మురుగు నీటిని విడుదల చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు వేయి రూపాయల జరిమానా విధించారు. భవిష్యత్తులో పారిశుద్ధ్య లోపంతో ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో హోటల్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.